అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 216. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.15.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## గాంధీభవన్‌లో సునీతారావు ధర్నా

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ:కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటేడ్ పదవులు ఇవ్వాలని ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సునీతారావు డిమాండ్ చేశారు. పోస్టుల విషయంలో పార్టీ మహిళా నాయకులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం హైదరాబాద్, గాంధీభవన్‌లో ఉన్న టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ ఛాంబర్ ముందు ఆమె ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరికి జోడు పదవులు ఇస్తున్నారని, మహిళా విభాగాన్ని విస్మరిస్తున్నారని అన్నారు. రెడ్డి, గౌడ్ సామాజిక తరగతుల వారికే పార్టీలో పెద్ద పీట వేస్తున్నారని ఆరోపించారు. మహేశ్‌కుమార్‌గౌడ్‌కు చెల్లెలు, మరదలు అయితే పదవులు వస్తున్నాయని విమర్శించారు. ఒకరికి రెండు పదవులు ఇవ్వటం కుదరంటూ మహేశ్‌కుమార్‌గౌడ్ అంటున్నారనీ, ఆయనకు మాత్రం ఎమ్మెల్సీ, అధ్యక్ష పదవి రెండు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఆయన ఒక పదవి వదులుకుని మహిళలకు ఇవ్వాలని కోరారు.

## దోస్త్ అడ్మిషన్లు యథాతథం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ షెడ్యూల్డ్ కులాల(రిజర్వేషన్ల సర్దుబాటు) చట్టం-2025 చెల్లదని పేర్కొంటూ దాఖలైన కేసుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులిచ్చింది. సదరు చట్టం చట్ట వ్యతిరేకమంటూ షెడ్యూల్ కులాల ఐక్య వేదిక ఉపాధ్యక్షులు గడ్డం శంకర్, మాల మహానాడు అధ్యక్షులు జి చెన్నయ్య వేసిన పిటిషన్లను బుధవారం జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావులతో కూడిన హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలన్న పిటిషనర్ల వినతిని తోసిపుచ్చింది. ఉత్తర్వులు జారీ చేసేందుకు నిరాకరించింది. దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియలో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. పిటిషనర్ల తరఫు సీనియర్ లాయర్లు వాదిస్తూ.. రాష్ట్రం జారీ చేసిన జీవో 33, జీవో 9, 10, 99 అమలును నిలిపేయాలని కోరారు. ఎస్సీ కులాల మధ్య రిజర్వేషన్ల వర్గీకరణకు ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌కు చట్టబద్ధత లేదన్నారు. కమిషన్ 2011 నాటి జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకోవడాన్ని తప్పుపట్టారు.

# ప్రాజెక్టుల నిర్మాణంలో రాజకీయ ఒత్తిళ్లకు లోనుకావద్దు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రాజెక్టుల నిర్మాణంలో పరిమితమైన అవగాహనతో రాజకీయ నాయకులు చేసే ఒత్తిళ్లకు లొంగవద్దని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులు, ఇంజినీర్లను ఆదేశించారు. సాంకేతిక అంశాలు, ఆర్థిక విషయాలపై స్పష్టమైన విజ్ఞానంతో పనులు చేపట్టాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని జలసౌధ ప్రాంగణంలో టీజీపీఎస్సీ ద్వారా నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్లు, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులకు సీఎం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారనీ, నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయని గుర్తు చేశారు. " 50, 60 ఏండ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టుల నుంచే నేటికీ మనకు నీళ్లు వస్తున్నాయి. నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలు తట్టుకుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేండ్లల్లోనే కుప్పకూలింది. ఈ తరహా ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క, సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూపు-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించారు. నీళ్ల కోసం పోరాటాలు, ఉద్యమాలతోనే తెలంగాణ వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతులు, ప్రజలు తీవ్ర అవమానాలకు గురయ్యారని చెప్పారు. ఇవి ప్రభుత్వ ఉద్యోగాలు కావనీ, భావోద్వేగంతో ముడి పడ్డాయని వ్యాఖ్యానించారు. కొత్త ఇంజినీర్లు తెలంగాణ పున:నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగమంటే నెలనెలా జీతం తీసుకోవడం కాదనీ, ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేయడమని అభిప్రాయపడ్డారు. గత పదేండ్లల్లో ప్రాజెక్టులను నిర్మించలేదన్నారు. రైతుల ఆత్మగౌరవం కోసమే తాము నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చురుగ్గా పని చేస్తున్నారని అభినందించారు. 738 మందికి నియామకపత్రాలు ఇచ్చినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి కావాలంటే రెండూ మూడేండ్లు



సరిపోతుందనీ, ఇంజినీర్ ఇన్ ఛీఫ్ కావాలంటే 30 ఏండ్లు పడుతుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రపంచంలోనే అతిపెద్ద పొడవైన టన్నెల్ అని చెప్పారు. అధికారులు, ఇంజినీర్లకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులను పూర్తి చేస్తామని వివరించారు.

హైదరాబాద్‌ను విశ్వేశ్వరయ్య కాపాడారు: ఉత్తమ్

హైదరాబాద్‌ను వరదల నుంచి కాపాడిన చరిత్ర మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకే ఆయనకు భారత రత్న దక్కిందన్నారు. నిజాంసాగర్ నిర్మించారని గుర్తు చేశారు. గొప్ప ఇంజినీర్లు తయారుకావాలని కోరారు. కొత్త ఇంజినీర్లు ప్రజలకు అమోఘమైన సేవలు అందించాలని సూచించారు. భారీస్థాయిలో పోస్టులను భర్తీ చేస్తున్నట్టు వివరించారు. మొత్తం 12 వేల మంది నీటిపారుదల శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు.

నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని చెప్పారు. అనంతరం అభ్యర్థులందరికీ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్ అధ్యక్షత వహించగా, ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, విప్ జగ్గారెడ్డి, ప్లానింగ్ కమిషన్ వైస్‌చైర్మెన్ చిన్నారెడ్డి, సలహాదారు ఆధిత్యనాద్ దాస్, ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానీయా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ జనరల్ జి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో బతుకమ్మ ఆడిన ప్రపంచ సుందరీమణులు

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: ప్రపంచ సుందరి-2025 పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన వివిధ దేశాల సుందరీమణులు భారతీయ సంస్కృతి, వారసత్వాలను ఆస్వాదించే పర్యటనలో భాగంగా బుధవారం చారిత్రక నగరమైన ఓరుగల్లులో అడుగుపెట్టారు. తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఆడి, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప ఆలయ శిల్ప సౌందర్యాన్ని తిలకించి వారు మంత్రముగ్ధులయ్యారు. ఈ పర్యటనకు జిల్లా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా వరంగల్‌కు చేరుకున్న ఈ అందాల బృందానికి హన్మకొండలోని హరిత కాకతీయ రిసార్టు వద్ద ఘనస్వాగతం



లభించింది. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నగర పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, స్థానిక మహిళలు సంప్రదాయ పద్ధతిలో మేళతాళాలు, బతుకమ్మలతో వారిని ఆహ్వానించారు. అనంతరం, హరిత కాకతీయ ప్రాంగణంలో స్థానిక మహిళలతో కలిసి ఈ సుందరీమణులు బతుకమ్మ ఆడారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొన్నారు.

# సింధు జలాల ఒప్పందాన్ని పునః సమీక్షించాలి: పాక్

హైదరాబాద్అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిలో 26మంది పర్యాటకులు చనిపోయిన విషయం తెలిసిందే. ఈ దాడిని తీవ్రంగా ఖండించిన భారత్..పాకిస్థాన్ దేశంపై దౌత్యపరంగా కఠినమైన ఆంక్షలు విధించింది. 1960లో ఇరుదేశాల మధ్య కుదిరిన సింధు జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేసింది. అదేవిధంగా సలాల్, బాగ్లీహార్ ప్రాజెక్టుల గేట్లు మూసివేసి పాక్‌ను తావుదెబ్బ కొట్టింది. ఈ క్రమంలో తాజాగా షరీఫ్ ప్రభుత్వం భారత్ ప్రభుత్వానికి కీలక లేఖ రాసింది. తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నామని, సింధూ జలాల ఒప్పందంపై సమీక్షించుకోవాలని పేర్కొంది. ఈ మేరకు పాకిస్తాన్ జల వనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా..



భారత జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శికి ఓ అధికారిక లేఖ రాసారు. భారత్ తీసుకున్న నిర్ణయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ సింధు జలాల ఒప్పందాన్ని కొనసాగించేలా భారత ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. పహల్గాం దాడికి పూర్వమే..పలుమార్లు సింధూ జలాల ఒప్పందాన్ని పునర్ సమీక్షించాలని పాక్‌ను పలుమార్లు కోరింది. అయినా కానీ నిమ్మకు నీరెత్తిన చందంగా షరిష్ ప్రభుత్వం వ్యవహరించింది. తాజా పరిణామాలతో ఖంగుతిన్న పాక్ ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని పునర్ సమీక్షించాలని భారత్‌కు లేఖ రాయడం గమనార్హం.

# కృష్ణా జలాల్లో 70 శాతం వాటా కోసం పట్టుబట్టాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కృష్ణా నది పరివాహక ప్రాంతం 70 శాతం తెలంగాణలో, 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున 70 జలాల వాటా కోసం ట్రిబ్యునల్ వద్ద పట్టుబట్టాలని ఇరిగేషన్ అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధంగా రావాల్సిన వాటాల సాధనకు చేస్తున్న ప్రయత్నాలను మరింత ముమ్మరం చేయాలన్నారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని జలసౌధలో రాష్ట్రంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గోదావరి బేసిన్ నుంచి పట్టిసీమ ద్వారా ఏపీ తీసుకుంటున్న 90 టీఎంసీలను ఎగువన వాడుకునేలా నీటి కోటా పెంచుకోవాలని చెప్పారు. ఈ అంశాలన్ని కృష్ణా బోర్డు దష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాటికి కృష్ణానదిపై నిర్మాణంలో ఉన్న అన్ని ప్రాజెక్టులకు కేటాయించిన నిర్ణీత నీటి వాటాల విషయంలో ప్రభుత్వ వాదనలు సమర్థంగా ఉండాలని అప్రమత్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టేటప్పుడు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నీటి వాటాల అనుమతులు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. 2027 జూన్ నాటికి రాష్ట్రంలో కృష్ణానది పై అసంపూర్తిగా ఉన్న సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నొక్కిచెప్పారు. అందుకనుగుణంగా నిర్ణీత గడువుతో పాటు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టుల పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. వాటికి నిధుల కొరత లేకుండా చూడాలని ఆర్థిక శాఖ అధికారులకు సూచించారు. భూసేకరణ వేగంగా పూర్తయ్యేందుకు రెవెన్యూ విభాగంతోనూ సమన్వయం



చేసుకోవాలనీ, స్పెషల్ ఆఫీసర్లు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సూదిని జైపాల్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఉద్దండాపూర్ వరకు మొదటి ప్రాధాన్యంగా పూర్తి చేయాలన్నారు. ఉద్దండాపూర్ వరకు పెండింగ్‌లో ఉన్న పనులు 18 నెలల్లో పూర్తి చేయాలనీ, అందుకు వీలుగా కార్యాచరణ ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. కోయిల్ సాగర్ లిఫ్ట్ ప్రాజెక్టును కూడా వచ్చే ఏడాది జూన్ లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్, జహహర్ నెట్టెంపాడు లిఫ్ట్, రాజీవ్ భీమా లిఫ్ట్ ప్రాజెక్టులను ఈ ఏడాది డిసెంబర్‌లోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. వీటికి సంబంధించి పెండింగ్‌లోని పనులు, కావాల్సిన నిధుల వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

# ప్రజాపాలన అంటే పేదల ఇండ్లను కూల్చడమేనా: కేటీఆర్

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణలో ప్రతిరోజు పేదల ఇళ్లతో పాటు వారి జీవితాలపై బుల్డోజర్లతో దాడి చేయడం ఏంటని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఏమైనా ఉందా అని నిలదీశారు. తాజాగా వరంగల్ లో కూల్చివేతలపై ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కేటీఆర్.. ఇవాళ మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్ లోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప ఆలయాన్ని సందర్శిస్తున్న నేపథ్యంలో వరంగల్ లో అధికారులు పేదల ఇళ్లను కూల్చుతున్నారు. రాజభవనాలలో



విలాసవంతమైన విందులు చేసి రూ. 200 కోట్లతో పాటు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృథా చేసిన తర్వాత మీ క్రూరీరమైన బుల్డోజర్లతో పేదల జీవితాలను నలిపివేయాల్సి వచ్చిందా అని నిలదీసారు. ఇంత చేశాక మీది ప్రజాపాలన అని పిలుచుకోవడం హాస్యాస్పదంగా ఉందని, రాహుల్ గాంధీ తెలంగాణ ప్రభుత్వ అమానవీయ చర్యలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# నేటినుంచి కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు

హైదరాబాద్‌బ్యూరో :అమృత్ తెలంగాణ: జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా కాళేశ్వరంలో గురువారం నుంచి సరస్వతి పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. త్రివేణి సంగమం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి సరస్వతి ఘాట్‌ను ప్రారంభిస్తారు. అనంతరం కాళేశ్వర త్రివేణీ సంగమంలో ఆయన పుణ్యస్నానం చేస్తారు. సీఎంతో పాటు పలువురు మంత్రులు కూడా ఈ పుష్కరాలలో పాల్గొంటారని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. పుష్కర ఏర్పాట్లపై ఆమె నిత్యం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి, అధికారుల్ని అప్రమత్తం చేస్తున్నారు. 12 ఏండ్లకు ఒకసారి వచ్చే ఈ అరుదైన సరస్వతి మహా పుష్కరాలు గురువారం ఉదయం 5 గంటల 44 నిముషాలకు తొగుట ఆశ్రమం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ సంకల్పంతో పాటు పుష్కర స్నానాలను ఆరంభిస్తారు. ప్రతి రోజూ ఉదయం 8.30 గంటల నుంచి 11 గంటల వరకు యాగాలు నిర్వహిస్తారు. ప్రతీ రోజూ సరస్వతి ఘాట్‌లో సాయంత్రం 6.45 నుండి 7.35 గంటల వరకు సరస్వతి ఘాట్‌లో ప్రత్యేక సరస్వతి నవరత్న మాలహారతి నిర్వహిస్తారు. పుష్కర్ స్నానం ఆచరించేవారికి తాత్కాలిక టెంట్ సిటీలను ఏర్పాటు చేశారు. వీటితో పాటు రోజూ రాత్రివేళ కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. సరస్వతి నది అంతర్వాహినిగా కాళేశ్వరం దగ్గర ప్రవహిస్తుంది. బుధవారం దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి



శైలజా రామయ్యర్ కాళేశ్వరంలో క్షేత్రస్థాయి పనుల్ని పరిశీలించారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆమె తెలిపారు. త్రివేణి సంగమంలో తొలిసారిగా కాశీ పండితులు నిర్వహించే నదీ హారతిలో సీఎం పాల్గొంటారని చెప్పారు. అధికారులు, సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని సూచించారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది బీఆర్ఎస్ : భట్టి

ఎర్రుపాలెం: అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో ఆ వివరాలు లెక్కలతో సహా త్వరలోనే వెల్లడిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అర్హులకు ఇండ్లు ఇస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లు మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్




యువ వికాసం, సన్న బియ్యం.. ఇలా ప్రతి ఇంటికి రూ. వేలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేండ్లు పాలించిన గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గాలికి వదిలేసిందన్నారు. రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లిపోయిందని విమర్శించారు. ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు.

## నేడు యాదాద్రిభువనగిరి జిల్లాకు..విశ్వసుందరి పోటీదారులు

భువనగిరి : అమృత్ తెలంగాణ: విశ్వసుందరీ పోటీల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక స్థలాలను గుర్తించి విస్తత ప్రచారం చేయడానికి పూనుకుంది. అందులో భాగంగానే ఆధ్యాత్మికం పర్యాటక కేంద్రమైన యాదగిరిగుట్టను, బెస్ట్ టూరిజం విలేజ్ పోచంపల్లిని ముస్తాబు చేస్తున్నారు. ప్రపంచంలోని విశ్వసుందరి కిరీటం కోసం తెలంగాణకు వచ్చిన సుందరీమణులు ఈ ప్రాంతాన్ని గురువారం (నేడు) సందర్శించనున్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ భారీ ఏర్పాట్లలో నిమగ్నమైంది. సుందరీమణులు రెండు బృందాలుగా విడిపోయి యాదగిరిగుట్టను ఒక బృందం, పోచంపల్లి మరో బృందం పర్యటించనుంది. రాష్ట్ర ప్రభుత్వం యాదగిరిగుట్టలో అత్యంత ఆధ్యాత్మిక శోభను ఉట్టిపడే విధంగా స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. పోచంపల్లిలో చేనేత వస్త్రాలతో స్వాగత తోరణాలు చేస్తూ రాష్ట్రంలోని పోచంపల్లి, గద్వాల, గొల్లభామ, నారాయణపేట తదితర చేనేత వస్త్రాలను ప్రదర్శనకు పెట్టనున్నారు. సుమారు 120 దేశాల నుంచి వస్తున్న ఈ వనితలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు రాచకొండ కమిషనరేట్ పోలీసులు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

# వైద్యుల సలహా మేరకే మందులను, టాబ్లెట్లను వాడాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

ఎలాంటి అస్వస్థత కైన వైద్యుల వద్ద చికిత్స ఉత్తమం
మూఢనమ్మకాలను, నాటు వైద్యాన్ని నమ్మ వద్దని సూచన.
మారుమూల గ్రామాల ఆదివాసీల కై మెగా మెడికల్ క్యాంపు ఏర్పాట్లు.
బోథ్ మండలం పట్నాపూర్ గ్రామం నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు.
పాల్గొన్న 250 మంది మారుమూల ఆదివాసీ గిరిజనులు
జనరల్ మెడిసిన్, యూరాలజీ, గైనకాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే చికిత్స.
యువతకు, ప్రజలకు గంజాయి మరియు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియమాలపై అవగాహన.



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మందులు ఇస్తున్న దృశ్యం




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పక్కన డాక్టర్ శశికాంత్



మెడికల్ క్యాంపు కు హాజరైన గ్రామ ప్రజలు


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : మారుమూల ఆదివాసి గ్రామాలలో ఉంటున్న ప్రజలకు వైద్య సేవలను అందించాలని సద్దుదేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున బోథ్ మండలం పట్నాపూర్ గ్రామం నందు ఈరోజు జిల్లా వైద్యశాఖ మరియు నిర్మల్ స్వప్న సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రారంభించడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలు నడుమ స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ, వైద్య బృందం తో రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. ముఖ్యంగా ఈ వైద్య శిబిరం నందు జనరల్ మెడిసిన్, యూరాలజీ, గైనకాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే చికిత్స నిర్మల్ స్వప్న మల్టీస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో వైద్య చికిత్సలను అందజేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు బోథ్ మండలం పట్నాపూర్, ఇన్కర్పల్లి, సుర్దాపూర్ మేడిగుడ్ గ్రామ ల నుండి దాదాపు 250 మంది ఆదివాసి ప్రజలు వైద్య శిబిరం నందు పాల్గొని వైద్య చికిత్సలను పొందడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను, టాబ్లెట్లను, గోలీలను వాడాలని సూచించారు. అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలందరూ వైద్య చికిత్సలను పొంది ఉచితంగా మందులను మాత్రమే వాడాలన్నారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకోకూడదు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి వైద్య సహకారం వచ్చిన ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని బాబాలను, మూఢనమ్మకాలను, చెట్ల మందులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. అదేవిధంగా ఆదివాసీలు గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయిని పండించడం వాడటం వ్యాపారం చేయడం వల్ల సమాజం నష్టపోతుందని అదేవిధంగా దానికి బానిస ఆయన కుటుంబాలు రోడ్డున పడతాయని తెలియజేశారు. ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా సరైన వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు కారణమై ప్రాణనష్టం సంభవిస్తుందని తెలిపారు. వాహనం నడిపే సమయంలో రోడ్డు నియమాలను సక్రమంగా పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని, ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్లైన్ నందు జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇలాంటివి జరుగుతున్న సందర్భంలో అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ హండ్రెడ్ సంప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కేటాయించిన ప్రదేశాలలో విధులను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని సరైన వయస్సు వచ్చిన తర్వాత వారికి త్వరలోనే లైసెన్స్ మేళాను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అర్హత ఉన్న వారు ప్రభుత్వ విధివిధానాల ప్రకారం లైసెన్సులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బూత్ సీఐ ఏ వెంకటేశ్వర్ రావు, ఎస్సై ఎల్ ప్రవీణ్, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ రవీంద్ర ప్రసాద్, ఏ జి పి పంతం శంకర్, డాక్టర్లు శశికాంత్, స్వప్న, మల్లేష్, సచిన్ బాబు, ధ్రువన్ కుమార్, రాహుల్, దినేష్, బోథ్ పీహెచ్సీ వైద్య సిబ్బంది, బోథ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన వారిని వెంటనే విడుదల చేయాలి.

బిజెపి ఎమ్మెల్యే రామారావు పటేల్, ప్రోత్బలం తోటి దాడులు... మూక దాడులు చేసిన వారిపై అట్రాసిటీ అత్యాయత్నం కింద కేసులో నమోదు చేయాలి... దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసనలు... ప్రభుత్వ భూమిలో హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించితే. అడ్డుకొని అధికారులు.... బుద్ధుడి విగ్రహాన్ని ప్రతిష్టిస్తే మాపై వందల సంఖ్యలో వచ్చి దాడులు చేసిన వారికి అండగా అధికారులు... అక్కడి నుంచి బుద్ధుడి విగ్రహాన్ని తరలించడం దళిత జాతికే అవమానకరం... దళితులారా ప్రశ్నించండి మేలుకోండి... ఒకరికి ఒక న్యాయం ఇంకొకరికి ఇంకొక న్యాయం ఇదేనా అధికారుల సిద్ధాంతం..... బుద్ధుడి విగ్రహాన్ని తొలగించినప్పుడు హనుమంతుడి విగ్రహాన్ని కూడా తొలగించాలి..... 24 గంటల్లో తొలగించకుంటే ఉద్యమం తీవ్రతరం... అంబేద్కర్ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, డిమాండ్



కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు మెమోరండం ఇచ్చిన దృశ్యం



ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బత్తుల రంజిత్, అంబేద్కర్ సంఘం నాయకులు

నిర్మల్ మే 14 ( అమృత్ తెలంగాణ ) ముధోల్ మండలం రాళ్ల బోరిగం, గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ ల ఆధ్వర్యంలో సోమవారం రోజు బుద్ధ పూర్ణిమ సందర్భంగా రాళ్ల బోరిగం, గ్రామంలో గల ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు పంచశీల నీలి జెండాలను ఎగురవేశారు ఘనంగా బుద్ధ పూర్ణిమ బుద్ధ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరము అక్కడ కు వచ్చిన దళిత ప్రజలు భోజనం చేస్తున్న సమయంలో రాళ్ల బోరిగం గ్రామ వీడిసి సభ్యులు అగ్రవర్ణాలు బీసీ సంఘాల నాయకులు ముకుమ్మడిగా 500 మంది జనాలను పోగుచేసుకుని కార్యక్రమము జరుగుతున్న స్థలము వద్దకు వచ్చి అందరూ ఒకేసారి ముకుమ్మడిగా రాళ్లతో కొడుతూ బూతు మాటలు తిడుతూ నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేశారు అక్కడ ప్రతిష్టించినటువంటి ప్రపంచ శాంతి మూర్తి గౌతమ బుద్ధుడి, విగ్రహాన్ని తొలగించారు ఇరువర్గాలకు గొడవ జరిగింది ఆ సందర్భం గా సంఘటన స్థలానికి జిల్లా ఎస్పీ, బైంసా ఏఎస్పి, సిఐ ఎస్ఐ లు చేరుకొని ఇరు వర్గాలపై లాఠీ చార్జి చేసి చదరగొట్టి అంబేడ్కర్ సంఘ నాయకుడు విట్టల్ కాంబ్లే ను, మాజీ సర్పంచ్ లక్ష్మన్, ను అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగింది ఆ సంఘటనకు నిరాశనగ బుధవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సంఘ భవనంలో దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం ఏర్పాటు చేసి అక్కడ జరిగిన సంఘటన వివరిస్తూ రాళ్ల బోరిగం గ్రామస్తులు ప్రత్యక్ష సాక్షులు పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ రాళ్ల బోరిగాం, గ్రామంలో గత సంవత్సర క్రితంగ్రామ విడీసీ సభ్యులు అగ్రవర్ణాలు హనుమాన్, విగ్రహాన్ని ప్రతిష్టించారు అందులో దళితులు గ్రామస్తులు అందరూ కలిసి సంతోషంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన జరుపుకోవడం జరిగింది బుద్ధుడి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేద్దామని గ్రామస్తులు వీడీసీ సభ్యులు తెలపడంతొ అందరూ సంసిద్ధత వ్యక్తం చేయడంతో లీగల్ గా అన్ని ఉండడంతో బుద్ధ పౌర్ణమి రోజు బుద్ధుడి విగ్రహాన్ని ప్రతిష్టించి ఎంతో సంతోషంగా గడుపుతున్న సమయంలో గ్రామస్తులు విడిసి సభ్యులు దాదాపు 500 మందిని తీసుకొచ్చి బుద్ధుడి విగ్రహం వద్ద ఉన్న దళితులను అకారణంగా దూషిస్తూ దాడులు చేయడంతో తీవ్ర గాయాలు కావడంతో వైద్యం పొందుతున్నారు అడ్డు వచ్చిన వారిపై పోలీసులు కూడా లాఠీచార్జి చేయడంతో పలువురికి గాయాలు అయ్యాయి హనుమంతుడి, విగ్రహం పెట్టినప్పుడు దళితులు ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు కానీ గౌతమ బుద్ధుడి, విగ్రహాన్ని ఎందుకు అడ్డుకుంటున్నారు అని అధికారుల ముందు తమ ఆవేదనను వ్యక్తం చేసిన అధికారులు అగ్రవర్ణాలకు అనుకూలంగా గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని తొలగించి తాసిల్దారు కార్యానికి పంపడం ఎంతవరకు న్యాయమని వెంటనే విగ్రహాన్ని యధావిధిగా బుద్ధ విగ్రహం ప్రతిష్టించిన అదే స్థలంలో తిరిగి ప్రతిష్టించాలని కోరారు లేనిపక్షంలో హనుమంతుడు విగ్రహాన్ని కూడా తొలగించాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ, దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు భత్తుల రంజిత్, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు తెలంగాణరాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి,దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు ముఖ్య గమనిక - జరిగే మండల స్థాయి సమావేశాలను విజయవంతం చేయగలరు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తలమడుగు ,తాంసి, భీంపూర్ మూడు మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం తలమడుగులోనీ రుయ్యాడిలో కలదు. మధ్యానం 1:00 గంటలకులి – బోథ్, నేరడిగొండ, బజార్ హత్నూర్, సోనాల నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం బోథ్ పట్టణ కేంద్రంలోని షాదీ ఖానాలో కలద మధ్యానం 3:30 గంటలకు – ఇచ్చోడ, సిరికొండ, గుడిహత్నూర్, మూడు మండలాల ముఖ్య నాయకుల సమావేశం ఇచ్చోడ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలదు ఈ సమావేశాలకు TPCC పరిశీలకులు సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్లసత్యనారాయణ గారు హాజరు కానున్నారు కావున కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ నాయకులు,అనుబంధ సంఘాలనాయకులుకార్యకర్తలు అభిమానులు హాజరుకాగలరని కోరుతున్నాము..



ఆడే గజేందర్ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ

# ముధోల్, బిజెపి ఎమ్మెల్యే రామారావు పటేల్ తీరుపై ఆగ్రహించిన బిజెపి దళిత కార్యకర్తలు..

గెలిచిందాక ఒక మాట గెలిచిన తర్వాత మరొక మాట - ఎమ్మెల్యే తీరు బాధాకరం



రాళ్ల బోర్గాం దళిత బిజెపి కార్యకర్తలు మాట్లాడుతున్న దృశ్యం

నిర్మల్ జిల్లా ముధోల్, మే 14 అమృత తెలంగాణ ముధోల్ మండలం బోరుగాం గ్రామంలో బౌద్ధ పూర్ణిమ రోజు బుద్ధ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వెళ్లగా దళితులపై ఆ గ్రామంలోని అగ్రవర్ణాలు రాళ్లతో దాడి చేశారు ఎమ్మెల్యే ఎన్నికల్లో రామారావు పటేల్ కోసం శాయశక్తుల పనిచేసి గెలిపించుకున్న ఏమి లాభం లేకపోయింది దళితులపై దాడి చేసిన ఎమ్మెల్యే స్థానికంగా ఉండి కూడా అక్కడి దళితులను పరిమర్శించలేదని ఆవేదనకు లోన్ అవుతున్నారు నేను ఎమ్మెల్యేగా గెలిస్తే మీ అందరికీ అందుబాటులో ఉండి మీకు ఎలాంటి సుఖాలు అయినా దుఃఖమైన నా దుఃఖంగా భావించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడంలేదని బోరిగాం గామా దళిత బిజెపి కార్యకర్తలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు తమ గ్రామంలో అగ్రవర్ణాల దాడి చేసి తమ మహిళలను రాళ్లతో కొట్టిన పట్టించుకోవడంలేదని తమ దుఃఖాన్ని వ్యక్తపరిచారు రామారావు పటేల్ ఎమ్మెల్యేగా ఉంటే మా సమస్యలన్నీ తీరుతాయని ఓటు వేసి గెలిపించుకుందాం అన్నారు కానీ గెలిచిన తర్వాత మమ్మల్ని స్థానికంగా ఉండి కూడా ఇప్పటివరకు మాట్లాడే దాఖలు లేవని అన్నారు దళిత బిజెపి కార్యకర్తలు మరి ఇంతవరకు ఆ గ్రామంలోని దళితల అగ్రవర్ణాల దాడి చేసి గాయపరిచిన పోలీసులు తమపై కేసులు పెట్టిన పట్టించుకోలేదని ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డారు అయ్యా మేము మీకు గెలిపించింది ఇందుకేనా మాకు దాడి చేసిన మీరు సంతోషపడుతున్నారా మేము మీ పార్టీ కార్యకర్తలు అయినా ఇంత జరిగినా మీ తీరు ఏమి బాగాలేదని ఆగ్రహించారు కుల పిచ్చితో దురాహంకారతో మీ ధోరణి ఉందని దుయ్యపట్టారు మా యొక్క బుద్ధని విగ్రహం ధ్వంసం చేసి మా పైన కేసులు పెట్టారని ఇది ఎక్కడి న్యాయం అని ఎమ్మెల్యేను అడుగుతున్నారు బిజెపి దళిత కార్యకర్తలు అయ్యా ఎమ్మెల్యే గారు మీ తీరు మార్చుకోండి వచ్చే స్థానిక ఎన్నికల్లో మా సత్తా ఏంటో మీకు చూపిస్తామన్నారు మీ కన్ను సన్నుల్లోనే ఇదంతా జరిగిందని మేము భావిస్తున్నామని అన్నారు బోరిగాం గ్రామ దళిత బిజెపి కార్యకర్తలు మా యొక్క బుద్ధని విగ్రహం ధ్వంసమే కాకుండా బుద్ధుడి విగ్రహం ఆనవాళ్లు లేకుండా చేశారు మా గ్రామంలోని మహిళలు అని చూడకుండా చిన్న పిల్లలు అని చూడకుండా దాడి చేయడం ఇది పిరికిపందమని అన్నారు దళిత బిజెపి నాయకులు మీకు మా పైన ప్రేమ ఉంటే ఇప్పటికైనా పై అధికారులతో మాట్లాడి మా గ్రామస్తులకు చర్చించి మా సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు దళిత బిజెపి కార్యకర్తలు ప్రభుత్వ భూమిలో వేరే విగ్రహాలకు అనుమతి ఎట్లా ఉంటది మహా విగ్రహాలకు ఎందుకు ఉండదని ఎమ్మెల్యేలేను ప్రశ్నిస్తున్నారు బోరిగాం బిజెపి దళిత నాయకులు పోలీసులు మా గ్రామంలోని పలువురుపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు మేము ఎవరి పట్టా భూమి ఆక్రమించలేదు ఎవరి భూమిని లాక్కోలేదు ఆయన మా మీద ఇంత కక్షణా ఎమ్మెల్యేని అడుగుతున్నారు బోరిగాం గ్రామ ప్రజలు అగ్రవర్ణాలకు ఒక న్యాయం మాకు ఒక న్యాయమా పై అధికారులు మా బుద్ధని యొక్క విగ్రహం తొలగించినట్లని మరొక విగ్రహాన్ని ఎందుకు ఉంచాలన్నది మా బాధ ప్రభుత్వా అధికారులు న్యాయంగా ఉంటే మాకు ఒక న్యాయం అగ్రవర్ణాలకు ఒక న్యాయమా ఇది ఎక్కడి న్యాయము అని బోరిగాం గ్రామ దళితుల ఆవేదన

## కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జైనథ్ మండలం నిరాల గ్రామం, త్రినేత్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన జైనథ్, బేల, భోరజ్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకులు , ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ పరిశీలకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ ముఖ్య అతిథిలుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ , మండల, బ్లాక్ , పట్టణ , జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసేందుకు ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు అతిధులు తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీకోసం కష్టపడే నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రతీ పదవికి ఐదు చొప్పున అప్లికేషన్ల స్వీకరించి అధిష్టానానికి పరిశీలనకు పంపుతామన్నారు . అనంతరం అధిష్టానం నిర్ణయం మేరకు పదవుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పార్టీ ఆదేశాను సారం పని చేయాలని పార్టీ సిద్ధాంతాలకు భిన్నంగా కార్యకర్తల ప్రవర్తన ఉంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ విషయంలో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాదని పార్టీకి అందరూ సమానమే అన్నారు. పార్టీ పటిష్టతే అందరి లక్ష్యంగా ఉండాలని అన్నారు. సమావేశంలో ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి డా. నరేష్ జాదవ్, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ గుండావర్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి అశోక్ రెడ్డి, ఆదిలాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాకులే , బేల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వామన్ వాన్ఖే, జైనథ్ ఆలయ చైర్మన్ అడ్డి రూకేష్ రెడ్డి, సీనియర్ నాయకులు గిమ్మ. సంతోష్ రావ్, అయిండ్ల దీపక్ రావ్ లతో పాటు జైనథ్, బేల, భోరజ్ మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

# నల్లగొండ వివేరా హోటల్ లో అందాల భామలు

భువనగిరి :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా మిస్ వరల్డ్-2025 బుధవారం వరంగల్ పర్యటనకు వెళ్తూ మార్గ మధ్యలో భువనగిరి బైపాస్ లో వివేర హోటల్ వి కన్వెన్షన్ కు అందాల భామలు మధ్యాహ్నం చేరుకున్నారు. వారికి తెలంగాణ రాష్ట్ర హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు సద్దివెంకట్ రెడ్డి, వివేర హోటల్ ఎండి రాఘవేంద్ర రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు. వరంగల్ జిల్లాలోని రామప్ప దేవాలయ సందర్శనకు వెళ్తూ మార్గ మధ్యలో వివేర హోటల్ ప్రత్యేక బోజనాలు ఏర్పాటు చేశారు. మొదటి బ్యాచ్ లో 29 మంది అందాల భామలు హాజరయ్యారు.

# మిస్సింగ్ కేసు నమోదు



ఇంట్లో నుంచి కనిపించకుండా పోయిన వాణి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 14 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రానికి చెందిన మహిళ గత నెల 23వ తేదీ నుండి బరకుంట వాణి 33 అను ఆమె కనిపించడం లేదని ఇన్ని రోజులు ఆమె ఆశుకి గురించి వెతికిన జాడ తెలియకపోయేసరికి ఈరోజు వాని యొక్క తండ్రి బరకుంట పెదముత్యం, తన కూతురు జాడ తెలుసుకొనుటకై పోలీస్ స్టేషన్ యందు దరఖాస్తు ఇవ్వగా ఎస్సై సాయికిరణ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

## రాష్ట్ర రెవెన్యూ మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ఈనెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో కుంటాల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ అవినాష్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

# మొగులు.. గుబులు.!

మల్హార్ రావు: అమృత్ తెలంగాణ: కొద్దిరోజు లుగా మేఘాలు కమ్ముకోవడం, ఈదురుగాలులు వీస్తుండడం, బుధవారం రాత్రి చిరు జల్లులు కురవడంతో రబీలో వరి సాగు చేసి ధాన్యం అమ్ముకోవడానికి పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాల్లో అరబోసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 13,780 ఎకరాల్లో వరి పంటలు సాగు చేయగా దాదాపు 9,760 ఎకరాల పంటను కోశారు. మిగతా 4,020 ఎకరాల పొలం కోతకు ఉంది. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు కురిస్తే తమకు తీవ్ర నష్టం జరుగుతుందని, దీంతో ఆర్థికంగా ఇబ్బందులు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు కురిస్తే కల్లాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు కూడా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అందించడం లేదని రైతులు వాపోతున్నారు. వేసవికాలంలో పశువులకు మేత అంతంత మాత్రంగానే లభ్యమవుతుంది. వానాకాలం ప్రారంభంలో సైతం పశువులకు మేత దొరకడం కష్టంగా మారింది. రబీలో వరి సాగు చేసిన రైతన్నలు పశువుల మేతగా వినియోగిస్తుంటారు.

# కొత్త పెళ్లి జంటను ఆశీర్వదించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు.. శ్రీకాంత్ రెడ్డివెంట యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతన్ రావు, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, నలిమేల నవీన్ రెడ్డి, దీపక్ రహీమ్ ఖాన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మైనర్ బాలిక కిడ్నప్ మరియు అత్యాచార కేసులో ఒకరికి పది సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు 3000 రూపాయలజరిమానా...

### జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ శిక్షలు తప్పవు..
### ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు..
### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి. మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారాం చేసినటువంటి వ్యక్తికి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు న్యాయ మూర్తి ఎస్ . శ్రీనివాస్ గారు పది సంవస్సరాల జైలు శిక్ష మరియు 3000 రూపాయల జరిమానా విధించినట్లు నిర్మల్ జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.. ఆదిలాబాద్ కి చెందిన నేరస్తుడు షైక్ సమీర్ సిర్గాపూర్ గ్రామం నుండి మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి కిడ్నప్ చేసి హైదరాబాద్, జైనూర్ పరిసరాలకు తీసుకువెళ్లి అత్యాచారం చేసినాడని ఎలుగు రవిరాజు ఫిర్యాదు మేరకు అప్పటి SI సంజీవ్ కేసు నమోదు చేయగా DSP ఉపేందర్ రెడ్డి (ప్రస్తుతం అదనపు ఎస్పీ) గారు కేసు విచారించి నెరస్తుని రిమాండు కి తరలించి చార్జి షీట్ వెయ్యగా గౌరవ మెజిస్ట్రేట్ నేరస్తుడు షైక్ సమీర్ కి పది సంవస్సరాల జైలు శిక్ష మరియు 3000 రూపాయల జరిమానా విధించినారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...


సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని ఎస్పీ తెలిపారు. పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.



పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి డి.ఎస్పీ ఉపేందర్ రెడ్డి (ప్రస్తుతం అదనపు ఎస్పీ అడ్మిన్ గా నిర్మల్ లో విధులు నిర్వర్తిస్తున్నారు) ని మరియు ఎస్ఐ సంజీవ్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ డల్లు సింగ్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎస్. ప్రభాకర్ హెడ్ కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత
# నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో రాజేష్ మీన ఐపిఎస్ పర్యవేక్షణలో ఈ రోజు సొన్ మండలం లోని గాంధీ నగర్ గ్రామంలో తెల్లవారుజామున సొన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సొన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ గోపి మరియు సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి గ్రామం లో తనిఖీ లు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 102 ద్విచక్ర వాహనాలను మరియు 3 త్రిచక్ర వాహనాలను సీజ్ చేయటం జరిగింది.

ఈ సందర్భంగా రాజేష్ మీన ఐపిఎస్ మాట్లాడుతూ....

జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నిర్మల్ పోలీసు.. మీ పోలీస్... లో భాగంగా మీ గ్రామం లో ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన మాకు 8712659599 కి సమాచారము ఇవ్వాలని , అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని సూచించారు. ఇట్టి ప్రోగ్రాం లో రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐ లు గోపి, అశోక్, ప్రొబేషనరీ ఎస్ఐ సుప్రియ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# భూభారతి సదస్సుల్లో స్వీకరించిన భూ సమస్యలు పరిష్కరించాలి.

### ఈనెల 16న కుంటాలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పర్యటన జిల్లా కలెక్టర్ కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి గ్రామ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్ని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని భూభారతి రెవెన్యూ సదస్సులకు పైలట్ మండలంగా ప్రభుత్వం ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ నెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుంటాల మండలంలో జరగనున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొననున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులు, ఆన్‌లైన్ ప్రక్రియ, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలపై కలెక్టర్ అధికారులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన



చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, ఎజాజ్ అహ్మద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భైంసా పట్టణంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.










అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ : బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. షి టీమ్ సిబ్బంది తో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. భైంసా లో షి టీమ్ సిబ్బంది ద్వారా కౌన్సిలింగ్ తో కుటుంబాలు నిలబడుతున్నాయని మేము నిర్మల్ రాక రావటానికి కష్టం గా ఉండటాన్ని ఎస్పీ అర్థం చేసుకుని భైంసా లో కౌన్సిలింగ్ ఇవ్వటం గురించి పిర్యాదు దారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయో మరియు పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్ తో చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు గోపినాథ్, నైలు, షి టీమ్ ఇంచార్జి మహిళా ఎస్ఐ పెర్సిస్ , షి టీమ్ సిబ్బంది, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు

# మైనారిటీ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లాలోని ప్రభుత్వ మైనారిటీ వసతి గృహ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో మైనారిటీ విద్యాసంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ వసతి గృహాల్లో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. 6, 7, 8వ తరగతుల్లో పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



మైనారిటీ వసతి గృహాల్లో అవసరమైన వసతులు, నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం లభించనున్నాయని, విద్యా సంవత్సరానికి అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మోహన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి..

మల్హార్ రావు:అమృత్ తెలంగాణ: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని సహకార సంఘం జిల్లా డిసిఓ వాల్య నాయక్ కొనుగోలు కేంద్రాల ఇంఛార్జ్ లను ఆదేశించారు. బుధవారం ఆయన తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్యతో కలిసి మండలంలోని ఎడ్లపల్లి, కొండంపేట, కొయ్యూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. మబ్బులు వస్తున్న నేపథ్యంలో మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులతో కొనుగోలుకు సంబంధించి ముఖాముఖి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లను ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే పూర్తి చేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ధాన్యం విక్రయించిన రైతులకు వారం రోజుల్లో డబ్బులు పడేలా చూడాలన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన వెంటనే ట్రక్ సిట్ ఇవ్వాలన్నారు.

# బెజ్జోర ఆలయంలో ఇటలీ సైనికుల బ్యాడ్జీలు లు లభ్యం.

బాల్కొండ : అమృత్ తెలంగాణ: నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజిక వర్గం లోని భీంగల్ మండలం లోని బెజ్జోర గ్రామంలోని బుజ్జ మహాదేవి ఆలయాన్ని ఆలయ ధర్మకర్త వేముగంటి (జంగం) రాజేశ్వర్ ఆహ్వానం మేరకు బుధవారం ప్రముఖ చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కంకణాల రాజేశ్వర్,ప్రముఖ చరిత్రకారులు,అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి కార్యదర్శి బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు సందర్శించారు. బెజ్జోర గ్రామంలోని బుజ్జమహాదేవి ఆలయం సందర్శనానంతరం గుడిలో ఒక మూలన పెట్టి ఉన్న బ్యాడ్జీలను కనుగొన్నాడు. వాటి ఛాయా చిత్రాల్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం రాష్ట్ర కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ కు లభించిన చిత్రాలను పంపడంతో వాటి గురించి సమాచారాన్ని వెతికితీసి అట్టి బ్యాడ్జీలు ఇటాలియన్ దేశపు సైన్యం లోని కెప్టెన్ల బ్యాడ్జీలని, అందులో ఇటాలియన్ కొలోనియల్ హెల్మెట్ (ఆర్టినరీ రెజిమెంట్ పీక్ హెల్మెట్) కాగా రెండవది (ఇటాలి ఇటాలియన్ ఆర్మీ కావల్రీ క్యాప్ బ్యాడ్జ్) గా గుర్తించ నైనదని తెలండంతో ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్,బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేస్తూ, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఈ బ్యాడ్జ్ లను అప్పటి సైనికులు ధరించే వారని అన్నారు. ఈ బ్యాడ్జీలు ఈ గుడిలోకి ఎలా వచ్చాయో తెలియ రావడం లేదు. కానీ గుడిలో భద్రపరచడం వల్లనే వీటి గురించి తెలుసుకునే అవకాశం లభించింది. ఈ బ్యాడ్జు (పతాకాలు) లను తెలంగాణ వారసత్వ శాఖ వారు మ్యూజియంలో భద్రపరచాలని ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్, బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు మరియు స్థానికులు కోరుతున్నారు.

అల్ల కొండలో కూడా పూర్వ కట్టడాలు లభ్యం

నిజామాబాద్ జిల్లా బాల్కొండ లోఅల్లకొండ ఖిల్లాలో పూర్వపు కట్టడాల ఆచూకి లభించినట్లు తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కంకణాల రాజేశ్వర్,ప్రముఖ చరిత్రకారులు,అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి కార్యదర్శి బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు, సంయుక్త కార్యదర్శి మండాజి అంజయ్య తెలియజేసారు.ఈ ఏడాది వేసవి కాలం కావడంతో ముళ్ళ పొదలు ఎడిపోవడంతో పూర్వపు కట్టడాలైన రాతి కడ్డటం తో నిర్మించిన పురాతన భవిని గుర్తించినట్లు ఈ భవి ఖిల్లా లోని అత్త కోడళ్ల భవికి మధ్యలో రెండు మహా వృక్షల మధ్య ఉందని వారూ వివరించారు. అలాగే బాల్కొండ ఎత్తయినా కొండల పై " భూరుజులు " మరమ్మతులు లేక కూలి పోతున్నాయని రాష్ట్ర పూరావాస్తు శాఖ పట్టించు కోవడం లేదని వారూ ఆవేదన వ్యక్తం చేసారు.

పురాతన విగ్రహాలు లభ్యం

ఫిబ్రవరి నెలలో ఖిల్లా పెద్ద చెరువు వెళ్లే దారిలో ఖిల్లా సరి హద్దు వద్ద పురాతన గణేష్, నాగు పాముల అల్లికల విగ్రహం తో పాటు రాతి శిల పై



చెక్కిన విగ్రహాలు గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెల్లి పోయారు. ఈ విషయం తెలుసు కున్న స్థానిక గ్రామ కమిటీ వారు స్థానిక పోలీసు వారు కూడా వెల్లి చూసారు.కానీ ఆ తర్వాత మరో రోజున ఇదివరకే కనపడిన విగ్రహాలు కనపడ కుండా పోయాయి.పైగ బాల్కొండ ఏ.బి నగర్ ఈత వనం దారిలో చెరువు కాలువ ఒడ్డున, ఎల్లమ్మ చౌక వద్ద ఒక పెద్ద శిలా పై పెద్ద రాతి పై ఏనుగు, ఓ అమ్మ వారి ప్రతి రూపం తో పాటు మరో రెండు రూపాలు చెక్క బడి ఉన్నయి. ఇది ఇలా ఉండగా బాల్కొండ లో ఎవరైనా గృహ నిర్మాణం కోసం పునాది తీస్తూ ఉండగా విగ్రహాలు లభ్యం కావడంతో చట్టానికి భయపడి గుట్ట చప్పుడు కాకుండా అర్ధరాత్రి వేళలో ఖిల్లా వద్ద మరియు బాల్కొండ ఏ.బి నగర్ ఈత వనం దారిలో వదిలేసి పోయి ఉండవచ్చు అని తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కంకణాల రాజేశ్వర్, ప్రముఖ చరిత్రకారులు, అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి కార్యదర్శి బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు, సంయుక్త కార్యదర్శి మండాజి అంజయ్య అభిప్రాయ పడ్డారు.ఒక ఆలయం లేదా చనిపోయిన వ్యక్తి సమాధి పైన గృహ నిర్మాణం చేయరాదని ఇలా చేస్తే ఇంట్లో వారందరికీ అరిష్టం సంభ విస్తుందని ఈ విషయాన్ని గ్రహించి నిర్మాణాలు చేస్తున్న ఇంటి యజమాని వెంటనే ఇంటి పనులు ఆపి వేసి జరిగిన విషయాన్ని పరిజ్ఞానం ఉన్న పండితుల్ని సంపాదించాలని అలాగే విగ్రహాలు లభ్యం విషయాన్ని గ్రామ పంచాయతీ లేదా రెవెన్యూ వారికి సమాచారం ఇస్తే బాగుంటుందని వారు విజ్ఞప్తి చేశారు.లభ్య మైన విగ్రహాలు ఎక్కడ వదిలేశారో వెలికి తీయాలని వారూ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జిల్లాలో ఆర్ఎఫ్ఆర్ (రైట్‌ఫుల్ ఫారెస్ట్ రూల్స్) అమలుపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయము తో పనిచేయాలని ఆదేశించారు. మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాలలో రహదారులు, బ్రిడ్జిలు, విద్యుత్ తదితర అభివృద్ధి పనులు చేపట్టేందుకు సంబంధిత అధికారులు అటవీశాఖకు సరైన విధంగా ప్రపోజల్స్ సిద్ధం చేసి పంపించాలని సూచించారు. అభివృద్ధి పనులు చేపట్టాల్సిన ప్రతి శాఖ తమ ప్రపోజల్స్‌ను అటవీశాఖతో సమన్వయం చేసుకుని ముందుగా ఆమోదం పొందాలన్నారు. చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు.

శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అటవీశాఖ అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత శాఖలకు త్వరితగతిన పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మినీ స్టేడియంలో విద్యార్థులకు అరటిపళ్ల పంపిణీ.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బుధవారం ఉదయం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్న విద్యార్థులకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అరటిపళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్య రీత్యా పండ్ల పంపిణీ కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు.


# ప్రేమలు బ్యూటీకి మరో బంపర్ ఆఫర్..!




తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. మలయాళ భామ మమితా బైజు ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ ని తెచ్చుకుంది. ప్రేమలు ఒక రెగ్యులర్ లవ్ స్టోరీనే కానీ అందులో నటించిన మమితా తన క్యూట్ లుక్స్, ఎక్స్ ప్రెషన్స్ తో యువత హృదయాలను దోచేసింది. ప్రేమలు బ్యూటీకి వచ్చిన ఈ క్రేజ్ ని క్యాష్ చేసుకోవాలని దర్శక నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ లో మమితా బైజుకి ఉన్న ఫ్యాన్స్ దృష్టిలో ఉంచుకుని ఆమెను ఇక్కడ సినిమాల్లో తీసుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే మాస్ మహరాజ్ రవితేజ సినిమాలో మమితా నటిస్తుందని తెలుస్తుంది. కిశోర్ తిరుమల డైరెక్షన్ లో చేస్తున్న అనార్కలి సినిమాలో మమితా బైజు నటిస్తుందని టాక్. ఈ సినిమాలో కయదు లోహార్ కూడా మరో హీరోయిన్ గా నటిస్తుందని చెబుతున్నారు. ఐతే ఈ సినిమాతో పాటుగా మమితా టాలీవుడ్ లో మరో బంపర్ ఆఫర్ అందుకుందని ఫిల్మ్ నగర్ టాక్. తెలుగులో ఒక క్రేజీ సినిమాలో హీరోయిన్ గా మమితాని ఓకే చేశారట. క్రేజీ హీరో స్టార్ డైరెక్టర్ కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలుస్తుంది. మమితా కూడా స్టోరీ వినగానే కనెక్ట్ అయ్యిందట. తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. ఐతే ఇప్పుడు అమ్మడు వరుస తెలుగు సినిమాలు చేసేందుకు రెడీ అయ్యింది. రవితేజ సినిమాలో మంచి రోల్ చేస్తుందని తెలుస్తుండగా ఈ సినిమాతో పాటు మరో కొత్త సినిమాకు లాక్ అయినట్టు తెలుస్తుంది. స్క్రీన్ మీద మమితా క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ కుర్రాళ్లను గిలిగింతలు పెట్టిస్తుంది. అందుకే యూత్ లో ఆమెకు ఉన్న ఈ క్రేజ్ ని పర్ఫెక్ట్ గా వాడుకోవాలని చూస్తున్నారు. మమితా బైజు తెలుగుతో పాటుగా తమిళ్, మలయాళ సినిమాల్లో రాణిస్తుంది. ప్రస్తుతం అమ్మడు దళపతి విజయ్ జన నాయగన్ లో కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తుంది. ఆ సినిమాలో పూజా హెగ్డే కూడా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. సౌత్ లో తన మార్క్ నటనతో ఆకట్టుకుంటున్న మమితా తెలుగులో బిజీ హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకోవాలని చూస్తుంది.

# టాప్ స్టార్లు చేయలేనిది విజయ్ చేస్తున్నాడు

ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరికి వెళ్లడం చాలా కామనైపోయింది. ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సిన సినిమాలు మరొకరికి వెళ్లడం చాలా కామనైపోయింది. ఈ మధ్య అది మరీ ఎక్కువైపోయింది. 2023లో హాయ్ నాన్న సినిమాతో డైరెక్టర్ గా టాలీవుడ్ కు పరిచయమైన శౌర్యువ్ మొదటి సినిమాతోనే మంచి హిట్ ను తన అకౌంట్ లో వేసుకున్నాడు. హాయ్ నాన్న లాంటి కత్తిమీద సాము కథను అతను డెలివర్ చేసిన విధానం అందరినీ మెప్పించింది. దీంతో హాయ్ నాన్న తర్వాత శౌర్యువ్ ఎవరితో సినిమా చేస్తాడనే ఆసక్తి అందరిలోనూ పెరిగిపోయింది. కానీ ఆ సినిమా రిలీజై ఏడాది దాటినా ఇప్పటికీ శౌర్యువ్ తన నెక్ట్స్ మూవీని అనౌన్స్ చేసింది లేదు. మధ్యలో ఎన్టీఆర్ తో సినిమా చేస్తాడని అన్నారు కానీ అది పట్టాలెక్కలేదు. ఎన్టీఆర్ కోసం శౌర్యువ్ ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను రెడీ చేసుకున్నాడు. ఆ యాక్షన్ మూవీని ఎన్టీఆర్ తో పట్టాలెక్కించడానికి శౌర్యువ్ ఎన్నో రకాలుగా ప్రయత్నించాడు



కానీ తారక్ షెడ్యూల్ పలు సినిమాలతో లాక్ అయిపోవడంతో ఈ టాలెంటెడ్ డైరెక్టర్ అదే కథతో మరో హీరోని సంప్రదించినట్టు తెలుస్తోంది. ఆ హీరో మరెవరో కాదు టాలీవుడ్ టాలెంటెడ్ హీరో, రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి తో కింగ్‌డమ్ సినిమా చేస్తున్న విజయ్, ఆ తర్వాత రవికిరణ్ కోలా తో ఓ సినిమా, రాహుల్ సాంకృత్యన్ తో ఓ సినిమాకు కమిట్ అయిన విషయం తెలిసిందే. ఈ రెండింటి తర్వాత విజయ్ చేయబోయే సినిమా శౌర్యువ్ తోనే అని సమాచారం. దీని గురించి ఇంకా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ లేదు కానీ ఇప్పటికే శౌర్యువ్- విజయ్ మధ్య డిస్కషన్స్ ఆఖరి దశకు చేరుకున్నాయంటున్నారు. అయితే గతంలో గౌతమ్ తిన్ననూరి, రామ్ చరణ్ తో సినిమా చేయాలనే ఆలోచనతో అతనికి ఓ కథ చెప్పగా, అది అనౌన్స్‌మెంట్ వరకు వచ్చి ఆగిపోయింది. అదే కథను గౌతమ్ ఇప్పుడు విజయ్ తో కింగ్‌డమ్ పేరుతో తెరకెక్కిస్తుండగా, ఇప్పుడు ఎన్టీఆర్ తో చేద్దామని శౌర్యువ్ రాసుకున్న కథను కూడా విజయే ఒప్పుకోవడం విశేషం.

# మహేష్-బన్నీల్లో ముందొచ్చేది ఎవరు?

ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా ఎస్ ఎస్ ఎంబీ 29- ఏఏ 22 చిత్రాలు హైలైట్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ లుగా ఎస్ ఎస్ ఎంబీ 29- ఏఏ 22 చిత్రాలు హైలైట్ అవుతోన్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా రాజమౌళి తెరకెక్కిస్తోన్న అడ్వెంచర్ థ్రిల్లర్ పై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ నే షేక్ చేస్తుందనే అంచనాలున్నాయి. అటు ఐకాన్ స్టార్ 22 సెట్స్ కు వెళ్లకముందే భారీ అంచనాలు నెలకొంటున్నాయి. - రీ-రిలీజ్ బ్లాస్ట్: నార్త్ అమెరికాలో 'జవాన్' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత అట్లీ టేకప్ చేసిన ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు పీక్స్ లో ఉన్నాయి. అయితే ఇప్పుడీ రెండు సినిమాల్లో ఏది ముందు రిలీజ్ అవుతుంది? అన్నది ఆసక్తికరంగా. ఎస్ ఎస్ ఎంబీ 29 రిలీజ్ ఏడాదిని



రాజమౌళి ఇంకా ప్రకటించలేదు. ఎలా లేదన్నా ఏడాదిన్నర తర్వాతే ఆ సినిమా రిలీజ్ ఉండే అవకాశం ఉంది. ఇంకా అంతకు మించే సమయం తీసుకునే ఛాన్స్ ఉంది. బన్నీ చిత్రం ఇంకా ప్రారంభమే కాలేదు. ఈ సినిమా మహేష్ కి పోటీగా ఎలా అంటారా? అట్లీ నుంచి రిలీజ్ అయిన సినిమా లేవి ఇంత వరకూ డిలే కాలేదు. చెప్పిన సమయానికే రిలీజ్ అయ్యాయి. అట్లీ వేగంగా పూర్తి చేసి రిలీజ్ చేస్తాడు. అయితే అవన్నీ కమర్షియల్ చిత్రాలు కాబట్టి సాధ్యమైంది. కానీ బన్నీ సినిమా టెక్నికల్ అంశాలతోనూ ముడి పడి ఉంది. అలాంటప్పుడు సమయం కూడా ఎక్కువగానే పడుతుంది. ఇప్పుడెలా సాధ్యమంటే? అట్లీ ప్రారంభానికి ముందే ఓ ప్రణాళికతో రంగంలోకి దిగాడు. ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ నుంచే పోస్ట్ ప్రొడక్షన్ కి సంబంధించిన పనుల కోసం హాలీవుడ్ స్టూడియోలతో సంప్రదింపులు జరుపు తున్నాడు.




# సీతమ్మ జీవితాన్నే మార్చేసిన ఘటన!




అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట. మరాఠీ మాతృ భాష కావడంతో పెర్ఫార్మెన్స్ తో ఇరగదీసిందట. మృణాల్ ఠాకూర్ అలియాస్ సతీమ కెరీర్ దేదీప్యమానంగ సాగిపోతున్న సంగతి తెలిసిందే. 'సీతారామం' సక్సెస్ తర్వాత గ్యాప్ వచ్చినా? వరుస ప్రాజెక్ట్ లతో ఒక్కసారిగా బిజీ అయింది. ప్రస్తుతం బాలీవుడ్ లోనే ఐదారు సినిమాలు చేస్తోంది. ఇందులో 'డెకాయిట్' చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీలోనూ తెరకెక్కి స్తున్నారు. తెలుగులో అవకాశాలు వస్తున్నా? కథలు నచ్చకపోవడంతో అంగీకరించడం లేదు. అలా చాలా ప్రాజెక్టులే వదులుకుంది. పారితోషికంతో పనిలేకుండా కేవలం కథాబలం...సవాల్ విసిరే పాత్రలే కావాలం టోంది. కథల విషయంలో అంత బలంగా నిలబడింది కాబట్టే సక్సెస్ లు అందుకుం టుంది. అయితే నటిగా ఇంత బిజీ అవ్వడానికి కారణమైన కెరీర్ మూలాలను మృణాల్ మరోసారి గుర్తు చేసుకుంది. నటన పట్ల తనకు ఉత్సాహం ఉన్నా? దాన్ని ఎలా ఆచరణలో పెట్టాలో తెలియక చాలా ఇబ్బంది పడిందిట. తన కలను ఎలా స్వీకరిస్తారో తెలియక తనలో ఫ్యాషన్ ను గురించి ఎప్పుడూ కుటుంబ సభ్యులతో పంచు కోలేదుట. అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com